
## రైతు భీమా కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ఈ నెల 11వ తేదీన మూడుచింతలపల్లి మండల రైతువేధికలో రైతులు రైతుభీమా కోసం పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. జూన్ 5వ తేదీలోపు కొత్తగా పట్టాదారు పాసుబుక్స్ వచ్చి భీమా చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే ఈ నెల 11వ తేదీన మూడుచింతపల్లి రైతువేధికలో రైతుభీమా కోసం నామినేషన్ ఫామ్ నింపి దానికి రైతు ఆధార్‌కార్డు, పాస్‌బుక్, నామిని ఆధార్‌కార్డుతో రైతు స్వయంగా వచ్చి సంతకం చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. ఇది వరకు రైతు భీమా ఉన్న రైతులకు అవసరం లేదన్నారు. కొత్తగా పట్టాదారు పాసుబుక్స్ వచ్చిన వారు రైతుభీమా నమోదు చేసుకోని వారు మాత్రమే రైతువేధికకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు 18నుంచి 59సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు మాత్రమే రైతుభీమాకు అర్హులని అన్నారు. ఇది వరకు రైతు భీమా ఉన్న రైతులు ఏమైనా మార్పులు చేయించుకోవాలన్నా రైతు వేధికలో వచ్చి చేయించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# దంచి కొట్టిన వర్షం..

### -రహదారులు ధ్వంసం

### -ప్రమాదపు అంచున ప్రయాణం



సల్వేంద్రిగూడ నుండి రంగాపూర్ వెళ్లే దారిలో రహదారిపై గోతిపడ్డ దృశ్యం.

**నందిగామ ఆగస్టు 9 ప్రభాతవార్త**

నందిగామ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి రహదారులు ధ్వంసం అయ్యాయి. నందిగామ నుండి సల్వేంద్రిగూడ,రంగాపూర్ వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారింది.భారీ వర్షపు నీటి ప్రవాహానికి కల్వర్టుల మధ్య గోతులు పడి వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తాయి. రాత్రి వేళలో ఈ రహదారిపై వెళ్లే వాహనదారులు ప్రాణాలు హరి చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ధ్వంసమైన రహదారులను సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

## తూంకుంటలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ప్రారంభం



తూంకుంటలోని శ్రీగాయిత్రీమాత క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు,పూజలు ప్రారంభమైన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

తూంకుంటలోని శ్రీగాయిత్రీమాత క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ప్రారంభమైనాయి. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి 354వ ఆరాధన ఉత్సవాలు,పూజలు ప్రారంభమైనాయి. ఈ ఆరాధన ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు కొనసాగనున్నాయి. శనివారం ఉదయం వేధబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రధాన అర్చకులు రాఘవేంద్ర పండితులు స్వామి వారికి బృందావనంకు పునర్ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ధ్వజారోహణ, గోపూజ, ధాన్య పూజ కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. ఈ ఆరాధన ఉత్సవాల్లో భక్తులు పాల్గొన్నారు. ఇక ఆదివారం ఉదయం ఆలయంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా నిర్మాల్య విసర్జన, ఫలపంచామృత అభిషేకం, పాదపూజ, కనకాభిషేకం, తులసి అర్చన, హస్తోదకం, తీర్థప్రసాద వితరణ,భోజన కార్యక్రమం ఉంటుందని, సాయంత్రం పల్లకి సేవ, రథోత్సవం, అష్టావధానసేవా, మంగళ హారతి నిర్వహించటం జరుగుతుందన్నారు. శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

# ఆనందోత్సవాల మధ్య రాఖీ పండుగ

### -మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి రాఖీ కట్టిన మాజీ జడ్పీటిసి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో రాఖీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని వివిధ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు అన్నదమ్ముల కు, అక్కాచెల్లెల్లు రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి ప్రేమానురాగాలను, అప్యాయతను అనుబంధాన్ని రాఖీబంధన్‌ను చాటుకున్నారు. రాఖీ పండుగ సోదర,సోదరీ అనబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఏటా ప్రజలు ఘనంగా రాఖీపండుగను జరుపుకోవటం ఆనవాయి తీగా వస్తుంది. ఎంతో దూరం నుంచి కూడ వ్యయ,ప్రయాసాలకు ఓర్చి కూడ సోదర,సోదరీ అనుబంధాలతో విచ్చేసి రాఖీలు కట్టి ఆశీస్సులు అందించటం, ప్రేమలను పంచుకోవటం జరుగుతుందని చెప్పవచ్చు. వివిధ నియోజకవర్గాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో మమేకమై రాఖీబంధన్‌ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసంకు శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య వెళ్లి ఆయనకు రాఖీ కట్టి సోదరి,సోదర బంధాన్ని చాటుకుని అప్యాయతను, ప్రేమానురాగాలను పంచుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామం నుంచి మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య, ఆమెతో పాటు ఆమె కూతురు చిన్నారి చేత కూడ సిహెచ్ మల్లారెడ్డికి రాఖీ కట్టించి ప్రేమానురాగాలను అనుబంధాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డికి రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి స్వీట్స్ తినిపించి ఆశీస్సులు అందుకున్నారు. దీనిలో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు ఎం.లాలయ్య కూడ పాల్గొన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి నివాసంకు రాఖీపండుగ సందర్భంగా వివిధ గ్రామాలు, మున్సిపాల్టీల నుంచి మహిళలు ప్రజలు చేరుకుని ఆయనకు రాఖీలు కట్టి రాఖీపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులకు మహిళలు కూడ రాఖీలు కట్టి ఆప్యాయతలను, ప్రేమానురాగాలను అనుబంధాన్ని పంచుకున్నారు. రాఖీ పండుగను జిల్లా ప్రజలు ఉత్సాహంగ ఘనంగా జరుపుకున్నారు. ఇక బిజెపి నాయకులు మాత్రం రాఖీ పండుగను నువ్వు నాకు రక్ష, నేనే నీకు రక్ష, మనందరం కలిసి దేశానికి రక్ష అన్న నినాదం, సందేశంతో హిందూ సంస్కృతి, సాంప్రదాయాలతో రక్షాబంధన్‌ను జరుపుకుని దేశభక్తిని కూడ చాటుకున్నారు. అన్నా చెల్లెల్లు-అన్నతమ్ములు అనుబంధాలు,అనురాగాలు,ప్రేమానురాగ బంధాలకు ప్రతీక రాఖీ పండుగ అని ప్రజలకు రాఖీ పండుగ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డికి రాఖీ కట్టిన శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య, కూతురు చిన్నారిల దృశ్యం

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, ఆగస్టు9, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు రాఖీపర్వదిన వేడుకలను శనివారం ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల మధ్య అక్క, చెల్లెళ్ళు తమ సోదరుల చేతులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు. సోదరులు తమ ఆడపడుచుల ఆశీర్వరాధం తీసుకున్నారు. పసిపిల్లలతోపాటు పెద్దల వరకు రాఖీలు కట్టుకుని సంప్రదాయాన్ని చాటుకున్నారు. కుటుంబసభ్యులతో ఆనందంగా గడిపారు. రాఖీలు, మిఠాయి దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. ఆమనగల్లు బస్టాండ్ ప్రయాణికులతో క్రిక్కిరిసిపోయింది. పండగ సంధర్బంగా బస్సుల కొరత ఏర్పడి ప్రయాణికులు తిప్పలు పడ్డారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులకు ఆయన మేనకోడలు సరళ (సోదరి రామేశ్వరమ్మ కుమార్తె) రాఖీ కట్టింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారులు దుర్గాప్రసాద్‌రెడ్డి, కృష్ణవంశీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న మేనకోడలు సరళ

# దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో శ్రావణమాస పూజలు

## -శ్రీవెంకటేశ్వర దేవాలయంలో వైభవంగా లక్షతులసి అర్చన

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త**

హిందువులు అత్యంత పవిత్రంగా భావించే శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలతో శ్రావణ శోభ సంతరించుకుంది.ఉపవాస దీక్షలతో భక్తులు దేవాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో శ్రావణమాస పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి.శ్రావణమాసం మూడవ శనివారంను పురస్కరించుకొని ఆలయంలో లక్ష తులసి అర్చన కార్యక్రమం భక్తుల కొలహాలం మధ్య ఘంగా కొనసాగింది.శనివారం స్వామి వారికి విశేష అలంకరణలతో పూజలు నిర్వహించగా కొడంగల్ పరిసర గ్రామాల ప్రజలతో పాటు తాండూర్,పర్గి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం నుంచే ఆలయ అర్చకులు,25 మంది వేద పండితులు లక్షమంది గోత్రనామాలతో నిరంతర పూజలు నిర్వహించారు.సుప్రభాత సేవలతో మొదలు కుంకుమార్చన,అభిషేకం తదితర పూజలను నిర్వహించారు.లక్ష తులసి అర్చన కార్యక్రమంలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్బంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా ఎన్‌సిసి విద్యార్థులు తగు భద్రత ఏర్పాట్లు చేశారు.అనంతరం వరహస్వామి ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వేదపండితులు ఓంప్రకాష్, వెంకటరమణ లోకూర్తి జయతీర్థాచారి,కిట్టుస్వామి,దొండెరావు జ్యోషి,జనార్ధన్‌లతో పాటు ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, వెంకట్‌రత్నం,నందారం ప్రశాంత్,బాలప్రకాష్ పాల్గొన్నారు.



లక్ష తులసి అర్చనలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



వెంకటేశ్వర దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**అభయాంజనేయ స్వామి ఆలయంలో:**

శ్రావణమాసం మూడవ శనివారంను పురస్కరించుకొని స్థానిక అభయంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి విశేష అలంకరణలతో అభిషేక పూజల్లో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.స్వామివారి అభిషేక పూజలు భక్తుల కొలహాలం మధ్య వైభవంగా నిర్వహించారు.

## నేటి నుంచి బోనాల ఉత్సవాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు 9, ప్రభాతవార్త:**

తలకొండపల్లి మండలంలోనీ గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం నుంచి జరిగే బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ రైతు కమిటీ అధ్యక్షులు రేణు రెడ్డి, డేవిడ్ లు అన్నారు. శనివారం నాడు గట్టుప్పలపల్లి గ్రామంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న యాదవుల పెద్దమ్మ బోనాలు నిర్వహిస్తామని, సోమ వారం నాడు గ్రామస్తులు అందరితో పోచమ్మ, ఈదమ్మ మైసమ్మ గ్రామ దేవతలకు బోనాలు నిర్వహిస్తామన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఐకమత్యంతో, అత్యంత వైభవంగా బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ రాజేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



ఘట్‌కేసర్‌లో జెండావిష్కరణ చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిగడపకు తీసుకుపోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం భారత యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. వాసవీ టవర్స్ ముందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి యూత్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది నాయకులను తయారు చేసి దేశానికి సేవ చేసే అవకాశం యూత్‌కాంగ్రెస్ కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల కార్తీక్‌యాదవ్, రఫియుద్దిన్, సాయిచరణ్‌రెడ్డి, బాలకృష్ణ, దామోదర్‌రెడ్డి, సల్మాన్‌రాజు, నిఖిల్, వివేక్‌రెడ్డి, హరివర్ధన్, మణికంఠ, బాబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**మాడ్గుల,ఆగష్టు9,ప్రభాతవార్త:-**

సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతల కు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండలంలోని ప్రజలంతా శనివారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంట్లో సోదరి మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. బస్టాండ్, షాపింగ్ ఏరియాలు మహిళలతో కిటకిటలాడాయి.



సోదరులకు రాఖీ కడుతున్న సోదరి

## భక్తిశ్రద్ధల మధ్య నూలు పూర్ణిమ గాయత్రి యజ్ఞం



మార్కేండేయ దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, ఆగస్టు9, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీభక్తమార్కేండేయ దేవాలయంలో శనివారం 39వ నూలుపూర్ణిమ గాయత్రి యజ్ఞం, గాయత్రి ధారణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పద్మశాలి యువజన సంఘం, భక్తమార్కేండేయ యువజన సంఘం, శ్రీభక్తమార్కేండేయ దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వేడుకలకు వయో భేదం లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గాయత్రి యజ్ఞం పురష్కరించుకుని పద్మశాలీయులు సంప్రదాయబద్దంగా గాయత్రి ధారణ స్వీకరించారు. అంతకు ముందు ఆలయ మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు శ్రీభక్తమార్కేండేయుని దర్శించుకున్నారు. నూలుపూర్ణిమ గాయత్రి ధారణ స్వీకరోత్సవానికి హాజరైన భక్తులకు నిర్వహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, గుర్రం సురేష్, అప్పం శివ, మామిడిశెట్టి రవి, ఎంగలి యాదగిరి, గాజుల సత్యరాములు, చెరుకు రవి, అప్పం అలివేలు, మస్నగిరి, ఏలె నిరంజన్, ఎంగలి శ్రీధర్, బావండ్ల శంకర్, గాజుల తిర్పతయ్య, గుద్దేటి మహేశ్, గాజుల తిర్పతయ్య, ఎంగలి రఘు, అప్పం శ్రీలత, ఎంగలి రమేశ్ తదితరులు ఉన్నారు.

## చేనుచెరువైంది.. గుండె బరువైంది

### తాటిగడ్డ తండాలో నీట మునిగిన వరి పైరు

### తల్లడిల్లుతున్న గిరిజన రైతన్నలు..





తాటిగడ్డతండలో నీట మునిగిన వరి చేను దృశ్యం.

**నందిగామ ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకొని అప్పులు చేసి వరి పైరు వేసుకున్న రైతులకు కన్నీరే మిగిలింది. గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తండాలో వరి చేలన్నీ నీటిలో మునిగిపోయాయి. పంటచెల్లన్ని మునిగి ఎక్కడ చూసినా వర్షపు నీరు నిలవడంతో పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ కు మొరపెట్టుకున్నారు. సెక్రటరీ ఆదేశాల మేరకు కారోబార్ శ్రీనివాస్ యుద్ధ ప్రాతిపదికన జెసిబి సహాయంతో వర్షపు నీటిని మళ్ళించారు. భారీ వర్షపు దాటికి తాటిగడ్డ తండ రైతు పరశురాం నాయక్ తో పాటు మరికొందరి వ్యవసాయ పంట పొలాలన్నీ చెరువులను తలపించాయి. వర్షపు నీరు ప్రవహించి నీళ్లన్నీ నాట్కో క్వాటర్స్ వైపు వచ్చి నిలిచిపోవడంతో ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలు బిక్కుబిక్కుమన్నాయి. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన బాధిత రైతులకు ఆర్థిక సహాయం అందించాలని మొరపెట్టుకుంటున్నారు.

## పాతబస్తీ అభివృద్ధి కోసం పాటు పడుతున్న ప్రభుత్వం : బోయ నరేష్

**చార్మినార్,ఆగస్టు 9 ప్రభాతవార్త :**
పాతబస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నద ని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ అన్నారు. ఉప్పుగూడ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో 16 లక్షల రూపాయల వ్యయంతో నూ తనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీ అభివృద్ధి కోసం పాటు పడుతు న్న దని, పాతనగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులు చురు కుగా జరుగుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నిష్కళంక ప్రజా సేవకుడు రాగం నాగేందర్

### : పిఎసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ



కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, తదితరులు

**శేరిలింగంపల్లి, అగష్టు 9 ప్రభాతవార్త**
నిష్కళంక ప్రజాసేవకుడిగా మూడుదశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఆయురారోగ్యాలతో శోభిల్లాలని పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్‌లోని తుల్జాభవాని అమ్మవారి దేవాలయం, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో రాష్ట్ర యువజన నాయకుడు రాగం అనిరుద్ యాదవ్, అభిషేక్ యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ జన్మదిన్నాన్ని పురస్కరించుకుని పేదలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవ చేస్తూ శేరిలింగంపల్లి డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, మెట్టుకుకుమార్ యాదవ్; మంజుల రఘునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు మిరియాల రాఘవరావు, వీరేశం గౌడ్, చింతకింది రవీందర్ గౌడ్, రవియాదవ్; లక్ష్మణ్‌యాదవ్; సయ్యద్ నయిమ్, గప్పర్, శ్రీకాంత్, భేరి రామచందర్ యాదవ్, బద్దం కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమ బంధానికి చిహ్నం రక్షాబంధన్

### - సిఐకి రాఖీ కట్టిన మహిళా పోలీసులు



**అత్తాపూర్ ఆగస్టు9, ప్రభాతవార్త :**
అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమ బంధానికి చిహ్నం రక్షాబంధనం అన్ని అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక వేడుకలు జరిగాయి. స్టేషన్‌లోని మహిళా కానిస్టేబు ల్స్ తమ సోదరుల మాదిరిగా భావించి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావుకి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమం ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన మహిళా పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడు తూ..."పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలి. మహిళా పోలీసులు చూపిస్తున్న ఈ ప్రేమ, గౌరవం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. మనందరం కలిసి ప్రజల కు మరింత మెరుగైన సేవలు అందిద్దాం" అని అన్నారు.

## హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు రాఖీలు

### వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బాలాపూర్ మహిళా పోలీసులు



హెల్మెట్ లేని ద్విచక్రవాహనదారునికి భార్య పిల్లల సమక్షంలోనే రాఖీ కడుతున్న మహిళా పోలీసు

**సరూర్‌నగర్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి రక్షాబంధన్ రోజు మహిళా పోలీసులు రాఖీలు కట్టారు. ఈ వినూత్న కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా పోలీసులు శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళ్తే.. రాఖీ పౌర్ణమి సందర్భంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు రహదారులపై హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిని ఆపి వారికి ఆప్యాయంగా రాఖీలు కట్టి హెల్మెట్లు విధిగా ధరించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. రక్షా బంధన్ రోజు కుటుంబ సభ్యులతో కలిసి హెల్మెట్లు లేకుండా వెళ్తున్న వారిని ప్రత్యేకంగా గుర్తించిన మహిళా పిసిలు వారి భార్యల సమక్షంలోనే రాఖీలు కట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, ఎస్ఐ సుధాకర్‌తో పాటు పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా షాకీర్ అలీ

**చార్మినార్,ఆగస్టు 9 ప్రభాతవార్త :**
హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా యండి షాకీర్ అలీ నియమితులయ్యారు. 2009వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన యండి షాకీర్ అలీ కాలాఫత్తర్ ఎస్ఐగా, రెయిన్ బజార్, చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ల డిఐగా, బండ్లగూడపోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. నగరంలోని మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ నుంచి బహదూర్‌పుర పోలీస్ స్టేషన్‌కు యండి షాకీర్ అలీ బదిలీపై వచ్చారు. బహదూర్‌పుర ఇన్‌స్పెక్టర్‌గా యండి షాకీర్ అలీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన ఎం.ప్రవీణ్ కుమార్ పిసిఆర్‌కు బదిలీ అయ్యారు.



భజరంగ్ సేనాఅధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావు గుప్తకు రాఖీ కడుతున్న దృశ్యం




కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్‌కు రాఖీ కట్టిన ఆడపడుచులు



జంపన ప్రతాప్‌కు రాఖీలు కడుతున్న దృశ్యం



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు రాఖీ కడుతున్న మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి



బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చ నాయకుడు మొహమ్మద్ మహమూద్‌కు రాఖీ కడుతున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్



రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కడుతున్న అక్కాచెల్లెలు టి.శైలజారెడ్డి, నాయిని శిల్పారెడ్డి



శనివారం బ్రహ్మకుమారిస్ చిక్కడపల్లి శాఖ ప్రతినిధి జయశ్రీ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేష్ లకు రాఖీ కట్టిన దృశ్యం



రక్షా బంధన్ కడుతున్న దృశ్యం

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



రాఖీ పౌర్ణమి సందర్భంగా కార్మిక నాయకుడు చింతల నాగరాజు నివాసంలో వాళ్ళ సిస్టర్స్ భవానీదేవి ఉమాదేవి నాగరాజుకి రాఖీ కట్టి ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు కుత్బుల్లాపూర్ అక్కచెల్లెళ్ల అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జీడిమెట్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త

**గోషామహల్ పరిధిలో..**

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రాఖీపౌర్ణమి పండుగను పురస్కరించుకుని వివిధ పార్టీలకు చెందిన నాయకులు గోషామహల్ నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ ద్వారా అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని పెంపొందిస్తుందన్నారు. తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్తకు రాఖీ కట్టారు. ఈకార్యక్రమంలో పలువురు లక్ష్మన్‌రావు, భరత్, ధనుష్‌లకు వాణిశ్రీ, అనురాధ, సమత్ర, ఆర్యాధలు రాఖీలు కట్టారు.

**హిందీనగర్ కమ్యూనిటిహాల్‌లో**

**గన్‌ఫౌ ండ్రి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ప్రపంచంలోనే ఈ పండుగ కు ఎంతో ప్రత్యేకత విశిష్టత ఉందని కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పేర్కొన్నారు. అన్నాచెల్లెల బందాన్ని దాని పవిత్రతను తెలియజేస్తూ ఈ పండుగను ప్రతి సంవత్స రం శ్రావణ మాసం పౌర్ణమి రోజు జరుపు కొవడం గొప్ప విషయమన్నా రు. హిందీనగర్ కమ్యూనిటిహాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పలువురు బిజెపి మహిళా నాయకురాలు కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌కు రాఖీ కట్టారు. ఈపందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇంటి ఆడపడుచు శక్తి స్వరూపణి, సాక్షాత్తూ మహాలక్ష్మి ప్రతిరూపం, అంతటిశక్తి గల సోదరి చేత రాఖీ కట్టించుకుంటే అరిష్టాలన్ని తొలగి దేవతలందరి అనుగ్రహం కలుగుతుందన్నారు. మహిళా నుంచి ఆశీర్వాదం తీసుకుని మిఠాయి అందచేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**జంపన ప్రతాప్ నివాసంలో**

**కంటోన్మెంట్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రాఖీ పండగ తో అన్న దమ్ములు అక్కాచెల్లెళ్ల మధ్య అనుబంధాలు. ప్రేమానురాగాలు మరింత పెరుగుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి, న్యూసిటీ కాలని లోని జంపనప్రతాప్ నివాసంలో రాఖీ పండుగ ఘనంగా జరిగింది. .జంపన ప్రతాప్ జంపన రవి లకు ఆయన సోదరీమణులు ఇరువురు సరోజ, సక్కుబాయి రాఖీ లు కట్టి స్వీట్స్ తినిపించి ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని దీవించారు. అదేవిధంగా కంటోన్మెంట్ కు చెందిన రిసోర్స్ పర్సన్స్ ( ఆర్పి )లు సందడి చేసారు. జంపనప్రతాప్.. రాఖీ లు కట్టి స్వీట్లు తినిపించి వాళ్ళ ప్రేమ అనురాగాన్ని చాటుకున్నారు. సదా.. ఆర్పి లకు తోడుగా ఉంటానని జంపన.ప్రతాప్ హామీచ్చారు. .ఈ కార్యక్రమం లో అర్పి లు ఆదిలక్ష్మి. మంజుల. శైలజ తదితరులు పాల్గొన్నారు.

**రాంచందర్ రావుకు రాఖి కట్టిన కార్తిక రెడ్డి**

**తార్నాక, ఆగస్టు 9 ప్రభాతవార్త :** సోదర భావానికి ప్రతీక అయిన రక్ష బంధన్ రాఖీ పౌర్ణమి వేడుకలను పురష్కరించుకొని మాజీ మేయర్ బండ కార్తిక చంద్రా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావుకు తార్నాకలోని వారి నివాసంలో రాఖి కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**గాంధీనగర్ డివిజన్‌లో...**

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** అన్నా, చెల్లెళ్ళ అనుబంధం అప్యాయతలకు నిదర్శనం రక్షా బంధన్ అని గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చ నాయకుడు మొహమ్మద్ మహమూద్, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ మరియు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జయ్ రామ్ రెడ్డిలకు కార్పొరేటర్ రాఖి కట్టారు. నీవు నాకు రక్షా...నేను నీకు రక్షా...మనం దేశానికి రక్షా.! అందుకు ఈ రాఖీ నిదర్శనం అని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బీజేపీ నాయకులు నర్సింహ, ఆనంద్ రావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రామ్‌నగర్ పూర్వ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో..**

రక్షాబంధన్ వేడుకలు సనాతన ధర్మానికి, హిందూ సంప్రదాయానికి ప్రతీకలుగా నిలుస్తాయని రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం రాఖీపౌర్ణమి సందర్భంగా వి.శ్రీనివాస్‌రెడ్డి అక్కాచెల్లెలు టి.శైలజారెడ్డి, నాయిని శిల్పారెడ్డి కట్టారు. మాజీ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి కుమారుడు నాయిని దేవేందర్‌రెడ్డికి వి.సమతారెడ్డికి, అదే విధంగా నాయిని సాత్విక్‌రెడ్డికి నాయిని సాన్వీరెడ్డి రాఖీ కట్టారు.

**ఎమ్మెల్యే ముఠాగోపాల్ రాఖీ కట్టిన బ్రహ్మకుమారిస్**

రక్షాబంధన్ ప్రేమను ప్రతిబింబించే పండుగ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోదరుడు, సోదరి మధ్య ఉన్న బంధం గురించి చెప్పేది రాఖీ పండుగ అని అన్నారు. శనివారం బ్రహ్మకుమారిస్ చిక్కడపల్లి శాఖ ప్రతినిధి జయశ్రీ తదితరులు ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేష్ లకు రాఖీ కట్టారు. అదేవిధంగా ముఠా నరేష్ జన్మదిన సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యేతో పాటు, బ్రహ్మకుమారిస్ ప్రతినిధులుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిరి ప్రతినిధులు రశ్మిత, ప్రసాద్ రావు, బిఆర్ఎస్ నాయకుడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ కాలనీలో**

**నిజాంపేట్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా, నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనమందరం దేశానికి, ధర్మానికి, మన సంస్కృతికి రక్ష అంటూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు జర్నలిస్ట్ కాలనీలోని పత్రికా విలేకరులకు రక్షా బంధనం కట్టారు. బలి చక్రవర్తికి లక్ష్మీదేవి, ఇంద్రునికి శచీదేవి రక్షా బంధనం కట్టడం మొదలుకొని ఈనాటి వరకూ అవిచ్ఛిన్నంగా సాగుతున్న ఈ రక్షా బంధన ఉత్సవం మనకు తెలియజెప్పే కర్తవ్యం, ధర్మ రక్షణలోనే నా రక్షణ కూడా ఉన్నది. సహోదరులమైన భారతీయులందరము సంఘటితమై మన సంస్కృతిని, మన దేశాన్ని రక్షించుకుంటూ తద్వారా ప్రపంచశాంతికి పాటుపడాలని ఈ సందర్భంగా స్వయంసేవకులు పేర్కొన్నారు. తమకు రాఖీ కట్టిన స్వయంసేవకులకు విలేకరులు రక్షా బంధనం కట్టి దేశ, ధర్మ రక్షణ కోసం ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో ముక్కర్ల లాలయ్య, నవీన్, ఏటూరి రఘు, కొలెపాక వెంకట్, శ్రీనివాస్, కృష్ణ, ఒర్సు లింగస్వామి, ప్రసాద్, డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, ఫణిధర్, తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట మండలంలో వైభవంగా "రాఖీ" వేడుకలు



గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో "నీవు నాకు రక్షా-నేను నీకు రక్షా" మనమిద్దరం దేశానికి రక్షా అంటూ రాకీలు కట్టుకుంటున్న యువకుల దృశ్యం



నార్సింగిలో కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్‌కు రాఖీలు కడుతున్న స్థానిక మహిళలు



గంధంగూడలోని ఓ ఇంట్లో సోదరులకు రాఖీలు కడుతున్న సోదరీమణులు

**నార్సింగి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
గండిపేట మండలంలో సనాతన ధర్మంలో ప్రత్యేక స్థానం ఉన్న "రాఖీ" వేడుకలు వైభవంగా జరిగాయి. అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీ వేడుకలలో ఆడపడుచులు తమ పుట్టింట్లో సందడి చేశారు. ఏడాదికోమారు తమ తోబుట్టువులను కలుసుకునేలా చేసే ఏకైక పండుగ రాఖీ పండగ. అన్ని గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, కిరాణాషాపులు అన్నీ రంగు రంగుల రాఖీలతో నిండిపోయాయి. ఈ రాఖీలను కొనేందుకు ఆడపడుచులు ఎగబడ్డారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిత్య శాఖల్లో సైతం స్వయం సేవకులు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాఖా ప్రాంగణాల్లో యువకులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని "నీవు నాకు రక్షా-నేను నీకు రక్షా" మనమిద్దరం దేశానికి రక్షా అంటూ నినాదాలు చేశారు. ఖానాపూర్‌లోని నిత్య శాఖ ప్రాంగణమంతా యువకుల కేరింతలతో పండగ వాతావరణంను తలపించింది. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, స్వయం సేవక్‌లు తలారి రాములు ముదిరాజ్, దుద్దాల రాజు కురుమ, మన్నె సురేష్ ముదిరాజ్ తదితరులు ఈ రాఖీ వేడుకల్లో పాల్గొని యువకులలో ఉత్సాహంను నింపారు. నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ నివాసగృహంలో ఆడపడుచులు అశోక్ యాదవ్‌కు రాఖీలు కట్టేందుకు ఎగబడ్డారు. అలాగే గంధంగూడలో కాంగ్రెస్ నాయకుడు హరీష్‌గౌడ్ ఇంట్లో సోదరులందరికి సోదరీమణులు రాఖీలు కట్టి మురిసిపోయారు. ఇలా అన్ని గ్రామాల్లో, అన్ని కుటుంబాల్లో రాఖీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.

## గిరిజనుల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదాం


### గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు వివేక్ వినాయక్



ప్రపంచ ఆదివాసీ దినోత్స వేడుకలు

**ముషీరాబాద్, ఆగస్ట్ 9, ప్రభాతవార్త:** గిరిజనుల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదామని గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు వివేక్ వినాయక్ పిలుపునిచ్చారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై నున్న కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీయులు గిరిజన వేశధారణలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వివేక్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీయుల సమగ్ర అభివృద్ధి కోసం ఆదివాసి బందు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కొమరం భీంకు భారతరత్న ప్రకటించాలని, ఆదిలాబాద్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గిరిజన ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు హెచ్.కే. నాగు, ప్రధాన కార్యదర్శి సోయం ప్రభాకర్, ట్రెజరర్ సోయం గోవర్ధన్, జాయింట్ సెక్రటరీ యాదగిరి, కుమరం నరసింగరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**అత్తాపూర్ ఆగస్టు9, ప్రభాతవార్త :**
భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్‌లో నిర్వహించనున్న సందర్భంగా శనివారం రాజేంద్ర నగర్ మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ముఖ్యఅతిథిలుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కన్యగారి నర్సింహ్మారెడ్డిలు హాజరై పార్టీ నాయకులతో కలిసి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాసభకు రాజేంద్ర నగర్ మండలం నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.ఏ. రియాజ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే ఆనంద్ గౌడ్ మండల సహాయ కార్యదర్శిలు జె విజయానంద్ గౌడ్ ఎండి షఫీ ఎర్రబోడు కార్యదర్శి పాండు లక్ష్మిగూడ కార్యదర్శి జే సదానంద గౌడ్ ఆఫీస్ కార్యదర్శి సత్యం భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు కన్యగారి లక్ష్మి మహిళా సమైక్య సభ్యులు రేష్మ అభిబ సిపిఐ రాజేంద్ర మండల కౌన్సిల్ సభ్యులు సయ్యద్ కాజా సాబీర్ కృష్ణ నాగార్జున చారి రామచంద్రయ్య బండి నరసింహ ఖలీల్ ఉడంగడ్డ కార్యదర్శి హుస్సేన్ భాయ్ మధు గాంధీనగర్ నుంచి ఎల్లయ్య మల్లేష్ పాల్గొన్నారు

## ముగిసిన శ్రీవారి పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాల సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణలు

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**
చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక పవిత్రోత్సవాలు శనివారం వైదిక కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా ముగిసాయి. వెంకటేశ్వర స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన పవిత్రోత్సవాలు ముడు రోజుల పాటు వివిధ రకాల ఆధ్యాత్మిక, పాంచారాత్రాగమ శాస్త్రోక్తంగా వేదపండితులు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు మంగళవారం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. వేదమంత్రాల సాక్షిగా.. శ్రీవారు అమ్మవారితో కలిసి పవిత్రోత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ఠ జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు పవిత్ర ఆహ్వానం, స్వస్తివచనం, రక్ష బంధనం, ఋత్వికరణము, అగ్ని ప్రతిష్ఠ, హవనం, వేద ప్రబంధ పారాయణము, ఆరగింపు, మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు

## అమ్మవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

వార్డు 4 పికెట్ లోని సంతోషిమాత దేవాలయంలో శనివారం అమ్మవారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి జనులందరూ అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారో గ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బన్సీలా ల్ పేట డివిజన్‌లోని గాంధీనగర్‌లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాల యం వార్షికోత్స వం సందర్భంగా నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. సాయిబాబాకు పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శాంతి కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరీసోదరుల ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

**-హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రక్ష బంధన్ పండుగ సోదరి సోదరుల ప్రేమ, ఆత్మీయతకు , అనురాగానికి ప్రతీక అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఒక సోదరి తన సోదరునికి రాఖీ కట్టి తన సంతోషాన్ని పంచుకోగా సోదరుడు ఎల్లవేళలా తన సోదరికి అండగా ఉంటానని సంకల్పం తీసుకుంటాడని పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రామ్‌నగర్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులు పారిశుధ్య కార్మికులై, శ్రేయోభిలాషులతో రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మనవరాళ్లు జశోదర, వేదాంషి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు, శ్రేయో భిలాషులు దత్తాత్రేయకు రాఖీ కట్టారు. దత్తాత్రేయ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు మన వీధుల్ని, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ మన ఆరోగ్యాన్ని సంరక్షి స్తున్నారని, అటువంటి వారిని మన కుటుంబ సభ్యులు గా చూడాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని అన్నారు. రక్షాబంధన్ కేవలం ఒకపండుగ మాత్రమే కాదని, అది మన కుటుంబ బంధాలను మరింత మెరుగు పరిచే పవిత్రమైన సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సోదరీమణులు కూడా పాల్గొనడం తనకు మరింత సంతోషాన్ని కలిగించిందని బండారు దత్తాత్రేయ గారు పేర్కొన్నారు.

## దానంను అభినందించిన నాగభూషణం,కృష్ణగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు కలుసుకొని అభినందించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖైరతా బాద్ తోలుపునూరి కృష్ణగౌడ్, శ్రీకాంత్ తదితరులు దానం నాగేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఉన్నతమైన సమాజ నిర్మాణానికి కళలు దోహదం

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

కళల ద్వారా ఉన్నతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో శ్రీ రాఘవ కూచిపూడి నృత్య, సంగీత కళానిలయం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు సాయి శరణ్య, సాయి శ్రావ్య అన్నారు. శనివారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరా య గానసభలో సంస్థ ప్రథమ వార్షికోత్స వ వేడుకలు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షతన వైభవంగా జరిగిం ది. కళలకుకాణాచి అయిన ప్రకాశం జిల్లా ఒంగోలు వేదికగా తమ కళా సంస్థను ఏర్పాటు చేసి శాస్త్రీయ సంగీతాన్ని, కూచిపూడి నృత్యాన్ని చిన్నతనం నుంచి నేర్పించడం ద్వారా క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగడమే కాకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు సంగీతం, నృత్యం తోడ్పడతాయన్నారు. తమ కళాకారుల ప్రతిభను రెండు తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా నుండి సినీ రంగంలో ప్రవేశించి మాటలు రచయితగా మరుధూరి రాజా, సంగీత దర్శకులుగా సాయి కార్తీక్ ప్రవేశించి ఉన్నత స్థాయికి చేరిన సందర్భంగా, నాటక రంగ గురువులు చిట్టా శివప్రసాద్, కూచిపూడి నృత్య గురువులు ఎస్వి శివకుమారి లను సత్కరించారు. కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది కళాకారులు కూచిపూడి నృత్యం, శాస్త్రీయ సంగీతంలో ప్రేక్షకులను అలరించారు. ముందుగా నటరాజ స్వామికి పూజ జరిపించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు, జస్వంత్, సుమంత్, కరవది నాగలక్ష్మి ్మ కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు.

## రేపు పెన్షన్‌దారుల 'మహాధర్నా'

**సైఫాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 11వ తేదీన ఇందిరాపార్కు వద్ద 'మహా ధర్నా' నిర్వహిస్తున్నామని సోషల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భరత్ సత్యనారాయణ, ఎం.శ్రీనివాసమూర్తి తెలిపారు. ప్రభుత్వం పెన్షన్‌దారులకు నగదు రహిత చికిత్స విధా నాన్ని ఏర్పరిచి తక్షణమే అమలు చేయాల ని, 2024 ఏప్రిల్ నుంచి ఉద్యోగ విరమణ పొందిన పెన్షన్‌దారులందరికి బెనిఫిట్స్ చెల్లించాలని, పెన్షనర్లకు ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని, ఐదు విడ తల కరువు భత్యాన్ని విడుదల చేయాలని, 2వ వేతన సంఘంను వెంటనే ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్‌దారులు సభలు, సమావేశా లు, వేడుకలు నిర్వహించుకోవడానికి వీలుగా 'పెన్షనర్స్ భవన్' ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మహాధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెన్షనర్స్, ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలోని పెన్షన్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ బాలగౌని బాలరాజ్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ అని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ అన్నారు. 40 ప్రతిపాదనలతో మండల్ కమీషన్ సమర్పించిన తర్వాత 1990 ఆగస్టు 7న కమీషన్ సిఫార్సులలో భాగంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన రోజు అని అందుకే నేడు మండల్ దేగా దేశంలో ఓబీసీలు అందరు జరుపుకుంటారని తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలోని పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో ఫ్రంట్ రాష్ట్ర నాయకులు అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణగౌడ్‌లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్, పండుగ సాయన్నలకు చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జరపబోయే జనగణనలో కులగణన చేసి ఓబీసీలకు, విద్యా, ఉద్యోగ, చట్ట సభల్లో 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న దొరలు, భూస్వాములు, దేశముఖ్ దౌర్జన్యాలు, అంత్యాచారాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా విరోచితం గా పోరాడారని గుర్తు చేశారు. దోపిడిదారుల సంపదను కొల్లగొట్టి పేదలకు పంచిపెట్టిన ఘనత పండుగ సాయన్నకు దక్కుతుందన్నారు. పండుగ సాయన్న స్ఫూర్తితో బీసీలంతా ఏకమై బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాడతాం అన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు శేఖర్, బడే సాబ్, సింగం నాగేశ్వర్ గౌడ్, పోతగాని ఐలన్ గౌడ్ పాల్గొన్నారు.

### లలితసంగీత మాధుర్యం మరువలేనిది : వేణుగోపాలాచారి

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

లలితసంగీతానికి ఉన్న ప్రాముఖ్యత నేటికీ చెక్కుచెదరలేదు... దాని మాధుర్యం మరువలేనిదని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. చిక్కడపల్లిలోని త్యాగరాజగానసభలో కళాసుబ్బారావు కళావేదికలో శనివారం ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము నిర్వహణలో లలిత సంగీత వైభవం పేరిట కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన ఈవిశ్లేషణాత్మక కార్యక్రమం జరిగింది.

# ఘనంగా రాఖీ పండుగ సంబురాలు



అత్తుకు రాఖీ కడుతున్న విద్యార్థులు



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



నూతన జంజీరాలు ధారణ చేస్తున్న భక్తులు



సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి

**సిద్దిపేటలో...**

**ప్రభాతవార్త ప్రతినిధి/మిర్‌దొడ్డి/కొమురవెల్లి/నంగునూరు ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రాఖీపండుగను జిల్లాలో శనివారం ఘనంగా జరుపు కున్నారు. సుదూరప్రాంతాలనుండి సోదరులకు రాఖీకట్ట డానికి అక్కాచెల్లెళ్లు రావడంతో ఇంటింటా పండగసందడి నెలకొంది. పట్టణంలో రాఖీలదుకాణాలు, స్వీటు హౌస్‌లు కిటకిటలాడాయి. సుదూరంలో ఉన్నవారు.. రావడం వీలులేనివారు పోస్టు ద్వారా, కొరియర్‌ల ద్వారా రాఖీలను అందించారు. రాఖీ పౌర్ణమితోపాటు శ్రావణ పౌర్ణమి కావడంతో గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని దేవాల యాల్లో శ్రావణపౌర్ణమి ఉత్స వాలు ఘనంగా జరిగాయి.

**బాలసదనంలో..**

సిద్దిపేటపట్టణ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని బాలసదనంలో రాఖీ పండగ ఉత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. బాలసదనంలోని విద్యార్థులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)తో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులకు రాఖీలు కట్టారు. యువజన దినోత్స వం సందర్భంగా విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ యువజనవిభాగం అధ్యక్షులు గయాజుద్దీన్ పరీక్ష ప్యాడ్ లను అందజేశారు.కార్యక్రమంలో మధు,హర్షద్‌హుస్సేన్, బాబా,రాజిరెడ్డి,ఫయాజ్,జఫర్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ సర్కారు...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో రాఖీపౌర్ణమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్ చార్జి హరికృష్ణకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మి, సందీప్‌యాదవ్, అజమాత్, శ్రీనివాస్, రషద్, వనజ, పద్మ, భవాని, రేణుక, కవిత, సన, బిజాని, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

**మిర్‌దొడ్డిలో...**

శ్రావణమాసం శనివారం మిర్‌దొడ్డి మండల పరిధిలోని ఆయాగ్రామాల్లో రక్షాబంధన్ పండగను ఘనంగా జరుపు కున్నారు. ఆయాగ్రామాల్లోని దేవాలయాలను సుంద రంగా అలంకరించి మహిళలు మంగళహారతులతో ప్రత్యే క పూజలు నిర్వహించారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడు కలు నిర్వహించారు. మండలంలోని ఆయాగ్రామాల్లో సోదరిలు, సోదరులకు రాఖీలుకట్టి కట్నకానుకలు అందు కున్నారు.

**కోహెడలో...**

కోహెడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సోదరిలు, సోదరులకు రాఖీలు కట్టి అను బంధాన్ని పంచుకున్నారు. ఆయాగ్రామాల్లోని దేవాల యాల్లో మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

**కొమురవెల్లిలో...**

మండల పరిధిలోని అయా గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వ హించారు. కాగా శ్రీమల్లికార్జునస్వామివారికి జోగిని శ్యామల ప్రతియేటా మాదిరిగానే ఈయేడు స్వామివారికి బంగారురాఖీ కట్టారు.

**బెజ్జంకిలో...**

మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఊరూరా రాఖీ పూర్ణిమ వేడుకలు...**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో రాఖీ పూర్ణిమ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణపూర్ణిమ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేకపూజలు, భజనలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు తోబుట్టువులకు రాఖీలతో రక్షాబంధన్ చేశారు.

**న్యాల్‌కల్‌లో...**

**న్యాల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రక్షాబంధన్ దినోత్స వాన్ని ఆనందోత్సా హాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామా ల్లోని ప్రధాన కూడళ్లలో స్నేహితులను కలుసుకుని ఒకరి కొకరు రాఖీలుకట్టుకుని పండగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

**మనూర్‌లో...**

**మనూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రక్షాబంధన్‌వేడుకలను ఘనం గా జరుపుకున్నారు.

**చౌటకూరులో...**

**చౌటకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రాఖీపండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, సంఘాలలో సైతం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రాఖీలు కట్టుకుని వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. మండలంలోని లక్ష్మీసాగర్, పోచంపల్లి, బొమ్మారెడ్డి గూడెం, సుల్తాన్‌పూర్, శివంపేట్ తదితర గ్రామాల్లోని రాఖీలదుకాణాల వద్ద ఆడపడుచులసందడి కానవచ్చింది.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 9,ప్రభాతవార్త:**

రాఖీ పండుగను చిన్నశంకరంపేట మండల వ్యాప్తంగా శనివారం సంతోషంగా జరుపుకున్నారు. రాఖీ దకాణాల వద్ద ప్రజల కోలాహలం నెలకొన్నది.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండలంలోని గడిపెద్దాపూర్ ముస్లాపూర్, సిల్వర్, చేవెళ్ల, బహిరన్ దిబ్బ, కాయిదంపల్లి, రెడ్డిపల్లి, వెంకట్‌రావుపేట, అప్పాజీ పల్లి, ముప్పారం, మాందాపూర్ తదితర గ్రామాల్లో శనివారం రాఖీపండగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

శనివారం రాఖీపౌర్ణమి వేడుకలను పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీభక్తమార్కండేయ మందిరంలో శుక్రవారం రాత్రి అంతా భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గద్దె వెంకటేశం దంపతులచే వేణుభట్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, పూజా కార్య క్రమాలు వైభవంగానిర్వహించారు. ఆర్యసమాజం ఈశ్వర్ మాస్టర్ ఆధ్వర్యంలో గాయత్రిహోమం నిర్వహించారు. హోమంలో పద్మశాలిసంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, గద్దె వెంకటేశం, బండారి సుదర్శన్, బండారి సుధీర్‌లు పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తమార్కం డేయ పల్లకీసేవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. కార్యక్రమంలో పద్మశాలిసంఘం కార్యవర్గ సభ్యులు కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, దోమల పండరి, పగడ శ్రీనివాస్, బండారి సుదర్శన్, బండారి సుధీర్, కొప్పెర లక్ష్మణ్, సగ్గం శ్రీనివాస్, గుజ్జరి రాందాస్, అరిగే అంజన్న, దాసరి పండరి, వెంకటయ్య, యెన్నం ప్రకాష్, కర్దాస్ పవన్‌కుమార్, మాడిశెట్టి జగదీష్, చిప్పు సత్యనారాయణ, గద్దె వెంకటేశం, కొండా శివరాజ్, గుండ్ల మల్లయ్య, పందాల కృష్ణ, గాజుల రామలింగం, ఇంజమూరి మల్లేశం, గుంజోటి విజయ కుమార్, గడ్డం పాండు, కోస్గి ప్రభు, జట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

కొల్చారం మండలవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సా హాలతో జరుపుకున్నారు.

**మునిపల్లిలో...**

**మునిపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మునిపల్లి మండలంలో రాఖీపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఖమ్మంపల్లి, మునిపల్లి, బుధేరా, కంకోల్, అంతారం, తాటిపల్లి, లింగంపల్లి, మల్లికార్జునపల్లి, బుస్సారెడ్డిపల్లి, మేళాసంగెం, పెద్ద చెల్మెడ తదితర గ్రామాలకు వెళ్లడానికి ఆటోలు, బస్సులు మహిళలచే కిక్కిరిసిపోయాయి. మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లడానికి వారు ఇబ్బందులు ఎదుర్కోవడం కన్పించింది. ప్రయాణంలో ఇబ్బందులు ఎదురైనప్పటికీ వారు అన్నాతమ్ముళ్లతో ఆనందంగా రక్షాబంధన్ జరుపు కున్నారు.

**నూతన జంజీరాల ధారణ...**

**సదాశివపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రక్షాబంధన్ సందర్భంగా శనివారం లోపలికోట శ్రీ హనుమాన్‌మందిరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో యజ్ఞో పవీతధారణ ఆలయమందిరం పంతులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జంజీరాలను వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, పోల పెద్ద సిద్దిరాములు, గాజుల అశోక్, మునిపల్లి మధు, పద్మ గణేష్, పద్మ, మల్లేశం, పోల సురేష్, మిను పూరి లింగం, మినుపూరి శ్రీకాంత్, పోల సంగమేశ్వర్, పోల విజయ్, పోల నరేష్, తుల్జారాం, లోపలికోట కుల బాంధవులు, ఆలయకమిటీ, సభ్యులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రాఖీపండుగను శనివారం గజ్వేల్‌నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో, బస్టాండ్‌సమీపంలో ఉన్న దుకాణ సము దాయాల ముందు రాఖీదుకాణాలను ఏర్పాటుచేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గజ్వేల్‌లో బస్టాండ్ సరిగాలేకపోవడంతో బస్సులు రోడ్డుపైనే నిలుప డంతో ట్రాఫిక్‌జామ్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుండి రాత్రి వరకు ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌జామ్ కాకుండా చర్యలు చేపట్టారు.

## 13లోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

జూన్ 5వ తారీఖు వరకు భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులు, కమిషన్ ట్రైబెల్ వెల్ఫేర్‌నుంచి అందిన ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టా హోల్డర్లు రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీన్‌చారి తెలిపారు. 18 సంవత్సరాలనుంచి 59 సంవత్సరాల వయసుగల రైతులు (14-08-2007 నుంచి 14-08-1966) దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. రైతులు తమ ఆధార్‌కార్డు, భూమి పట్టాపాసు పుస్తకం, నామిని ఆధార్‌కార్డు, రైతుబీమా ఎన్‌రోల్‌మెంట్ ఫామ్‌లతో రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవా లన్నారు. రైతుబీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులే స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

**కంది, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

**మనూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్‌చౌహాన్ తెలిపారు.

**సిర్గాపూర్ ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.హరికృష్ణ తెలిపారు.

**న్యాల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రైతుబీమా కోసం ఈ నెల 13వ తారీఖు లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ తెలిపారు.

### వైభవంగా మార్కండేయ మహాముని శివలింగ రధయాత్ర

**చార్మినార్,ఆగష్టు 9 ప్రభాతవార్త :** శ్రీమార్కండేయబాల భక్తసమాజం ఆధ్వర్యంలో శనివారం పాతబస్తీలో అత్యంత వైభవంగా శ్రీమార్కండేయ మహాముని శివలింగ (రధయాత్ర) ఊరేగింపు జరిగింది. సిప్లిగంజ్ నుంచి ప్రారంభమైన ఊరేగింపు పలు ప్రాంతాలు మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో బహదూర్‌పుర మార్కండేయబాలభక్తసమాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**చౌటకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

గుండెపోటుతో మృతిచెందిన మండల పరిధిలోని కోర్పెలుగ్రామానికిచెందిన గ్రామపార్టీ అధ్యక్షులు చందా పురం శ్రీనివాస్‌ముదిరాజ్ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శనివారం నివాళులర్పిం చారు. క్రాంతికిరణ్ శనివారం శ్రీనివాస్ నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. బిఆర్‌ఎస్‌నేత పట్లోళ్ల జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, నాయకులు పట్లోళ్ల నరసింహారెడ్డి, యాదగిరిరెడ్డి, జీల మహేష్ ముదిరాజ్, దర్పన్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, ప్రభురెడ్డి, కాంగ్రెస్‌నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్, సార గో వర్ధన్‌ముదిరాజ్, నాగులపల్లి శ్రీహరి తదితరులు పాల్గొని కన్నీటివీడ్కోలు పలికారు.

## గొప్ప కావ్యకన్యక నైమిష గ్రంథం డా. మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

ఈప్రపంచానికి రచయితలు, సృజనకారులు చూపులతేనే కాదు రచనలతోనూ కవి సమాజానికి ఇస్తారని, అలాంటిదే రచయిత శేషాచలపతిరావు కన్న ఒక అద్భుతమైన బాలిక, గొప్ప కావ్యకన్యక నైమిష గ్రంథమని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. ఇందులోని అంశాలన్నీ ప్రతీఒక్కరికీ సులువుగా అర్ధమయ్యేరీతిలో రచించి అందించారని, ముఖ్యంగా అలనాటి మహాభారతం నుండి ఇప్పటివరకు దైవము, ప్రకృతి వరకు సంబంధిత ఎన్నో అంశాలను స్పృశించారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మానుగ్రర శేషాచలపతిరావు రచించిన నైమిష గ్రంథా విష్కరణసభ ఘనంగా జరిగింది. ఇన్‌కంటాక్స్ శాఖ మాజీ చీఫ్ కమిషనర్ రాయసం వెంకటరామయ్య సభాధ్యక్ష తన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంస్కృతికశాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ గౌరవ అతిథులు కె.భాస్కరరావు, డా.తటవర్తి రాజ గోపబాలం, వారణాసి వెంకటకృష్ణమూర్తి, సంస్థ కార్య దర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి నైమిష గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈసందర్భంగా మామిడి హరికృష్ణ అద్భుత అజరామరమైన ప్రతీఒక్కరూ గుర్తించుకోదగ్గ గ్రంథమిదని కొనియాడారు. అనంతరం ఇతర అతిథులు మాట్లాడారు.

## కమ్యూనికేషన్ సిస్టమ్స్ పురోగతిపై అంతర్జాతీయ సదస్సు విజయవంతం

**నిజాంపేట్, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ప్రగతినగర్‌లోని వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ ఇంజినీరింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్స్ పురోగతిపై మూడు రోజులపాటు జరిగిన 6వ అంతర్జాతీయ సదస్సు శనివారం విజయవం తంగా ముగిసింది.

సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఫ్రాన్స్‌లోని ఐఎంటి బిజినెస్ స్కూల్, అసోం కజిరంగా విశ్వ విద్యాలయం, మోహన్‌బాబు విశ్వవిద్యా లయం సంయుక్తంగా ఈసదస్సు ను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జెయూకేటీ ఇన్‌ఛార్జ్ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ డా. ఎ. గోవర్ధన్, ఇస్రో ప్యారవ్ సెంటర్ డైరెక్టర్ జ్ఞానగాంధీ వాసుదేవన్, అలాగే వెబైల్ యాప్స్ ఇండియా సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ మకుపాటి, టైమ్స్ ఇంట ర్నెట్ ప్రొడక్ట్ హెడ్ డా. నిశాంత్ స్తనాహ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి సదస్సు లు వివిధరంగాల పరిశోధ కులకు అనుసంధాన వేదికలుగా నిలుస్తాయని పేర్కొ న్నారు. కృత్రిమ మేధ, సైబర్ భద్రత, డేటా అనలిటిక్స్ రంగాల పురోగతి సమాజానికి మరింత భద్రత, సౌలభ్యాన్ని అంది స్తుందని అన్నారు. సదస్సులో 24 దేశాల నుంచి 1450 పరిశోధన పత్రాలు అందగా, వాటిలో 100 పత్రాలను ఎంపిక చేసి రెండు సంపుటాలుగా ప్రచురించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. సదస్సు సందర్భంగా ఐఆర్‌డిబిటి నుండి డా. రవి వడమాని, యుఎస్‌ఎల్‌లోని ఎస్‌జె ఎస్‌యూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. సప్తరుషి సేన్ గుప్తా, ఎన్ఐటి తిరుచిరాపల్లి నుండి డా. యు. శ్రీనివా సులు కీలక ప్రసంగాలు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఉత్తమ పరిశోధన పత్రాలకు పురస్కారాలు అందజేశారు. కళాశాల డైరెక్టర్ డా. బి.చెన్నకేశవరావు మాట్లాడుతూ నిపుణుల పరిచయాలు, సంయుక్త కృషి వల్ల పరిశోధ నలకు మరింత దిశా నిర్దేశం లభిస్తుందని అన్నారు.

## పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో గాయత్రీ మాలల పంపిణీ

**మెదక్ టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని మొదటి వార్డు ఔరంగాబాద్‌లో శ్రీమాణిక్యప్రభు మందిరంలో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీపౌర్ణమి, జంధ్యాలపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనం తరం పద్మశాలి కులబంధువులందరికీ గాయత్రీ మాలలు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఖీపౌర్ణమి సందర్భంగా గాయత్రీ మాలలు పంపిణీచేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్స రము

రాఖీపౌర్ణమి పురస్కరించుకొని పద్మశాలికులబంధువులందరికీ గాయత్రీ మాలలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

రాఖీ పండుగను పురస్కరించుకొని చిన్నశంకరంపేట మాజీ సర్పంచ్ కంజర్ల శంకరప్ప మనుమడు ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ గత మూడురోజులుగా పట్టణమహిళలకు చీరలను అందిస్తున్నాడు. అమెరికా నుండి కొన్నినెలల క్రితం పట్టణానికివచ్చి అనేక సేవాకార్యక్రమాలను చేపట్టారు. పట్టణంలోని పురాతన ఆలయం అయిన సోమేశ్వరాలయం తవ్వకాలలో బయటపడిందని, ఆ ఆలయాన్ని తాతయ్యదగ్గరుండి అభి వృద్ధిచేశాడన్నారు. పట్టణాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్వామి, జాలరాము, శ్రీమాన్, లింగం, ప్రసాద్, నాగరాజు, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

## నిండు కుండలా హుస్సేన్‌సాగర్

**హైదరాబాద్, ఆగస్టు 9,ప్రభాతవార్త:**

గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు హుస్సేన్‌సాగర్ నిండు కుండలా మారింది. ఎగువనుంచి పెద్ద ఎత్తున వరదనీరు హుస్సేన్‌సాగర్ చేరుకోవడంతో తూము గేట్లు ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. లోతట్టుప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికా రులు సూచించారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**నారాయణఖేడ్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

గుండెపోటుతో యువకుడు మృతిచెందిన ఘటన ఖేడ్ మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సంజీవన్‌రావుపేటకు చెందిన ఎంబరి రవి (34) శనివారం ఉదయం తన నివాసంలో ఉండగా అకస్మాతుగా గుండెపోటు వచ్చింది. దీంతో చికిత్స నిమిత్తం వెంటనే అతడిని కుటుంబీకులు ఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. ఈసంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అమ్మవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** వార్డు 4 పికెట్ లోని సంతోషిమాత దేవాలయంలో శనివారం అమ్మవారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి జనులందరూ అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

**సికింద్రాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని గాంధీనగర్‌లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. సాయిబాబాకు పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శాంతి కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరీసోదరుల ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

### -హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ



పారిశుధ్య కార్మికులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న హర్యానా పూర్వ గవర్నర్ బండారుదత్తాత్రేయ

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రక్ష బంధన్ పండుగ సోదరి సోదరుల ప్రేమ, ఆత్మీయతకు , అనురాగానికి ప్రతీక అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఒక సోదరి తన సోదరునికి రాఖీ కట్టి తన సంతోషాన్ని పంచుకోగా సోదరుడు ఎల్లవేళలా తన సోదరికి అండగా ఉంటానని సంకల్పం తీసుకుంటాడని పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రామ్‌నగర్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులు పారిశుధ్య కార్మికులై, శ్రేయోభిలాషులతో రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మనవరాళ్లు జశోదర, వేదాంషి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు, శ్రేయోభిలాషులు దత్తాత్రేయకు రాఖీ కట్టారు. దత్తాత్రేయ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు మన వీధుల్ని, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ మన ఆరోగ్యాన్ని సంరక్షి స్తున్నారని, అటువంటి వారిని మన కుటుంబ సభ్యులు గా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఈ రక్షా బంధ న్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మన కుటుంబ బంధాలను మరింత మెరుగు పరిచే పవిత్రమైన సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమం లో బ్రహ్మకుమారి సోదరీమణులు కూడా పాల్గొనడం తనకు మరింత సంతోషాన్ని కలిగించిందని బండారు దత్తాత్రేయ గారు పేర్కొన్నారు.



ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను సన్మానిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, తొలుపునూరి కృష్ణగౌడ్‌లు

## దానంను అభినందించిన నాగభూషణం,కృష్ణగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు కలుసుకొని అభినందించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖైరతాబాద్ తోలుపునూరి కృష్ణగౌడ్, శ్రీకాంత్ తదితరులు దానం నాగేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి

## ఉన్నతమైన సమాజ నిర్మాణానికి కళలు దోహదం



నృత్యకళాకారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** కళల ద్వారా ఉన్నతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో శ్రీ రాఘవ కూచిపూడి నృత్య, సంగీత కళానిలయం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు సాయి శరణ్య, సాయి శ్రావ్య అన్నారు. శనివారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షతన వైభవంగా జరిగింది. కళలకుకాణాచి అయిన ప్రకాశం జిల్లా ఒంగోలు వేదికగా తమ కళా సంస్థను ఏర్పాటు చేసి శాస్త్రీయ సంగీతాన్ని, కూచిపూడి నృత్యాన్ని చిన్నతనం నుంచి నేర్పించడం ద్వారా క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగడమే కాకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు సంగీతం, నృత్యం తోడ్పడతాయన్నారు. తమ కళాకారుల ప్రతిభను రెండు తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా నుండి సినీ రంగంలో ప్రవేశించి మాటలు రచయితగా మరుధూరి రాజా, సంగీత దర్శకులుగా సాయి కార్తీక్ ప్రవేశించి ఉన్నత స్థాయికి చేరిన సందర్భంగా, నాటక రంగ గురువులు చిట్టా శివప్రసాద్, కూచిపూడి నృత్య గురువులు ఎస్వీ శివకుమారిలను సత్కరించారు. కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది కళాకారులు కూచిపూడి నృత్యం, శాస్త్రీయ సంగీతంలో ప్రేక్షకులను అలరించారు. ముందుగా నటరాజ స్వామికి పూజ జరిపించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు, జస్వంత్, సుమంత్, కరవది నాగలక్షి ్మ కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు.

## సిఎంఆర్ఎఫ్‌తో బాధితులను ఆదుకుంటాం:ఎమ్మెల్యే



**దోమ.ఆగష్టు9 ప్రభాతవార్త.:**అనారోగ్య బాదితులను ముఖ్యమంత్రి సహాయనిదితో ఆదుకుంటామని పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని అయినాపూర్ గ్రామనికి చెందిన ఎమ్ శివలీల,చాకలి వెంకటయ్య,ఎండి బురాన్,చాకలి సత్యామ్మ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఆ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశన్నగౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.ఆస్పత్రిలో అయినా ఖర్చులను శివలీల కు 24000 రూపాయలు చాకలి వెంకటయ్య కు 12000 ఎంమ్‌డి గురాన్ గారికి 56000 రూపాయలు చాకలి సత్యమ్మకు 36000 రూపాయలు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆశన్నగౌడ్ కోరిక మేరకు ఎమ్యేల్యే రామ్మోహన్‌రెడ్డిశనివారం నాడు సీఎం రిలిఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు.

ఈ సందర్బంగా ఆశన్నగౌడ్ మాట్లాడుతూ.ఆరోగ్యపరమైన సమస్యలున్న,రోడ్డు ప్రమాదంలో గాయపడిన చికిత్స పొందిన తనను సంప్రదించాలని,ఎమ్యెల్యే రామోహన్ రెడ్డి సహకారంతో వైద్యానికి అయ్యే ఖర్చులను సీఎంరిలీఫ్,ఎల్ఓసీ రూపంలో అందించే విధంగా కృషి చేస్తనని తెలిపారు.

గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు నల్లసాయిలు, రవికుమార్ గౌడ్, లబ్దిదారులు పాల్గొన్నారు. ¬

## లలితసంగీత మాధుర్యం మరువలేనిది : వేణుగోపాలాచారి




సభలో ప్రసంగిస్తున్న వేణుగోపాలాచారి, ఎం.కె.రాము తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** లలిత సంగీతానికి ఉన్న ప్రాముఖ్యత నేటికీ చెక్కుచెదరలేదు... దాని మాధుర్యం మరువలేనిదని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. చిక్కడపల్లి లోని త్యాగరాజగానసభలో కళాసుబ్బారావు కళావేదికలో శనివారం ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము నిర్వహణలో లలిత సంగీత వైభవం పేరిట కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ విశ్లేషణాత్మక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేణుగోపాలాచారి నేటికీ లలిత సంగీతం సజీవంగా ఉందంటే అందుకు కారణం రసమయి వంటి గొప్ప సంస్థల కృషేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. రమ్యారావు, రూపారావు నిర్వహించిన కూచిపూడి నృత్యవిభావరి ఆహుతులను ఆకట్టుకుంది.

## వైభవంగా మార్కండేయ మహాముని శివలింగ రధయాత్ర



శ్రీ మార్కండేయ మహాముని శివలింగ రధయాత్ర ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

**చార్మినార్,ఆగష్టు 9 ప్రభాతవార్త :** శ్రీ మార్కండేయ బాల భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం పాతబస్తీలో అత్యంత వైభవంగా శ్రీ మార్కండేయ మహాముని శివలింగ (రధయాత్ర) ఊరేగింపు జరిగింది.సిప్లిగంజ్ నుంచి ప్రారంభమైన ఊరేగింపు పలు ప్రాంతాలు మీదుగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్,శ్రీ కాంత్,మార్కండేయ బాల భక్త సమాజ్ ప్రతి నిధులు శంకర్,పులిపాటి ప్రభాకర్, దుర్గేష్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీ కాంత్, ఎంఐఎం నాయకులు ప్రమోద్ కుమార్ జైన్,టిడిపి సీనియర్ నాయకులు నాగు నగేష్,బి.శ్యాంసుందర్, బి.వై.శ్రీ కాంత్,కాంగ్రెస్ నాయకులు భాను చందర్ యాదవ్,భారత, మధు,శేఖర్, చిన్న,వైఎస్ఆర్‌సిపి నాయకులు తిరుపతి శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**నందిగామ ఆగస్టు 9 ప్రభాతవార్త** నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో రైతుల కోరిక మేరకు ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు శనివారం చేగూరు రైతులు ధరూర్ సతీష్ పటేల్ ఆధ్వర్యంలో రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడం గర్వకారమని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈరవీందర్, లైన్మెన్ రాజు కు రైతులు గునుగుర్తి రత్నయ్య, గ్రామ రైతులు ధన్యవాదాలు తెలిపారు

## కోటపల్లి ఏఎంసి డైరెక్టర్ జె.బందెప్ప మృతి

### ..భాధిత కుటుంబానికి రూ. 15వేలు ఆర్థిక సాయం



**పెద్దేముల్, ఆగస్టు9, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంఇందూరు గ్రామానికి చెందిన కోటపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ జె.బందెప్ప మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఏఎంసి చైర్మెన్ జి,అంజయ్య అన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతు డైరెక్టర్ బందెప్ప మృతిచెందడంతోశనివారం కోటపల్లి మార్కెట్ కమిటిచైర్మెన్‌జి,అంజయ్య,వైస్ చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి, ఇందూరు నరేందర్ సేట్ తదితరులు భాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాడ సానుభూతి నివ్యక్తంచేశారు. ఇందూరు నరేందర్ సేట్ రూ. 10వేలు, ఎస్.నారాయన్‌రెడ్డి రూ. 5 వేలు భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. డైరెక్టర్ బందెప్పకుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదు కునేందుకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



ఆమనగల్లులో జెండా ఎగురవేస్తున్న అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్

**ఆమనగల్లు, ఆగస్టు9, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యువజన కాంగ్రెస్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. పట్టణంలోని యువజన కాంగ్రెస్ జెండా దిమ్మెవద్ద అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ జెండా ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు మిఠాయిలు పంచి, పలు చోట్ల మొక్కలు నాటారు.

కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక్కగా యువజన కాంగ్రెస్ నిలబడుతుందన్నారు. యువతను రాజకీయాలకు దగ్గర చేయడంలో యువజన కాంగ్రెస్ అత్యంత కీలకంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాపోరాటాలతో ప్రజలకు సేవలందించడమే యువజన కాంగ్రెస్ ధ్యేయమని తెలిపారు. కార్య క్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి,గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపిపి దావ ధనంజయ్య, క్యామ రాజేశ్, షాబుద్దిన్, కొండల్‌రెడ్డి, ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కరీం, రహీమ్, కాలె మల్లయ్య, కొప్పు విజేందర్, పాతకోట రాజు, గౌస్, జగదీశ్, గోరటి మహేందర్, శివ, మైసయ్య, హరి తదితరులు ఉన్నారు.

## అన్నా చెల్లెళ్ల బందానికి ప్రతీక రక్షాబంధన్

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

రాఖీ ఫౌర్ణమిని పురస్కరించుకుని ప్రజలు రాఖీ పండుగనుసాంప్రదాయబద్దంగా ఘనంగా జరుపుకున్నారు. శనివారం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలప్రజలురాఖీపండుగను ఘనంగా జరుపుకున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో, అదే విధంగా తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో వార్డుల్లో అన్నదమ్ములకు అక్కా,చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీస్సులు అందజేశారు.

రాఖీ పండుగ అన్నదమ్ముల,అక్కా చెల్లెల్ల ఆత్మీయతా, ఆప్యాయతకు ప్రతీకగా రాఖీబంధన్ నిలుస్తుందని ప్రతి ఏటా రాఖీ పండుగను సోదర,సోదరీ భావంతో పండుగను సాంప్రదాయబద్దంగా ఈ రాఖీబంధన్ పండుగను ఘనంగా జరుపుకోవటం జరుగుతుందన్నారు. చిన్నారిల నుంచి పెద్దల వరకు యువతులు, మహిళలు సోదరులతో ఎంతో ప్రేమానురాగాలను పంచుకుని అనుబంధాలను చాటుకోవటానికి ఈ రాఖీ పండుగ దోహదపడుతుంది. శనివారం ఉదయం నుంచే రాఖీ పండుగను పురస్కరించుకుని అక్కా,చెల్లెల్లు, అన్నదమ్ములకు రాఖీలు కట్టడానికి విచ్చేసి వారికి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి తీపిరాగాలు పంచుకుని ప్రేమ ఆప్యాయతను వారు పంచుకోవటంజరిగింది.రాఖీ పండుగను పురస్కరించుకుని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ గ్రామాల్లోని



ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు, శ్రీస్వామి వార్లకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాల్లో, వార్డులలో రాఖీ పండుగ సంబరాలు మిన్నంటాయి. రాఖీపండుగతో ఇళ్లల్లో సందడి నెలకొని పండుగను ఉత్సాహంగ,సంతోషంతో ప్రజలు జరుపుకున్నారు.అయితే రాఖీపండుగను పురస్కరించుకుని తూంకుంట మున్సిపాల్టీ మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను ఆయన నివాసంకు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి రాఖీపండుగ సందర్భంగా ఆయనకు రాఖీని కట్టి స్వీట్స్ తినిపించి సోదర,సోదరీ భావాన్ని అప్యాయతను చాటుకున్నారు. దీనిలో తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ అవిర్భావ వేడుకలు

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త** :జాతీయ యువజన కాంగ్రేస్ అవిర్భావ వేడుకలను యువజన కాంగ్రేస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.శనివారం కొడంగల్ పట్టణంలోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కొడంగల్ యూత్ కాంగ్రేస్ అద్యక్షులు రెడ్డి శ్రీనివాస్ అద్వర్యంలో నిర్వహించిన 65వ జాత2ఈయ యువజన కాంగ్రేస్ అవిర్భావ వేడుకలను నిర్వహించారు

.కార్యక్రమానికి హాజరైన యువజన కాంగ్రేస్ జాతీయ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు,కొడంగల్ మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్‌లు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రేస్ పాత్ర ఎంతో కీలకమన్నారు.

చాలామంది కాంగ్రేస్ పార్టీలో ఉన్న నాయకులు గతంలో యువజన కాంగ్రేస్ నాయకత్వం నుండి వచ్చిన వారే కష్టపడి పని చేసిన వారికి పార్టీలో సముచిత స్దానం ఉంటుందని గుర్తు చేశారు.కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ పట్టణ అద్యక్షులు కొడంగల్ నయ్యూం,బీసీ సంఘం



తాలూకా నాయకులు భీమ్‌రాజ్,తాలూకా ఉపాద్యక్షులు జూనియర్ కృష్ణంరాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ సొండె మహిపాల్, అశ్వక్, యుసుఫ్, విజయ్‌కుమార్, మహిపాల ్,షఫీ, సాయిలు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**కోట్‌పల్లి ఆగస్టు, 9 ప్రభాతవార్త;** మండలంలో రాఖీ పండుగ వేడుకలు శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి, రాంపూర్, జిన్నారం, కరీంపూర్, బార్వాద్, తదితర గ్రామాలల్లో సోమవారం నాడు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఉదయానే ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగ రాఖీ పండుగ అన్న చెల్లెలు,తమ్ముడు అక్కకు, అనుబంధానికి గుర్తుగా ప్రత్యేక గుర్తుగా రాఖీ పండుగ చెప్పుకుంటారు. అన్న చెల్లెలు, అన్న తమ్ముడులకు రాఖీలు కట్టారు. అన్నా చెల్లెలకు, అక్కాలకు పేగు బంధం ప్రేమను రాగాలకు పెంచే రోజు రాఖీ పండుగ ఈ పండుగ రోజున అన్నా తమ్ముల్లు, అక్కా చెల్లలుకి జీవిత కాలం ఒకరికి ఒక్కరు రక్షణగా కవచంతో భరోసా ఇచ్చుకునే పండుగే రక్షాబంధన్...ఇంటి ఆడబిడ్డలకు ఎంతటి కష్టం వచ్చిన నేనున్నాను అని దైర్యం ఇచ్చి తన కష్టాన్ని క్షణంలో మరిపించే పదం అన్నా తమ్ముడు, అమ్మ పంచిన ప్రేమతో అన్ని సమయాల్లో అండగా నిలిచి తల్లిలా మంచి కోరేది మన అక్క చెల్లెలు...అలా ఏనుగు అంత దైర్యం ఇచ్చే ప్రతి అన్న తమ్ముడుకి అలాగే తల్లిలా అన్నా తమ్ముడులకు అలాగే తన ప్రేమను పంచుతూ వారి మంచిని కోరే చెల్లెలకు అక్కలకు శుభాకాంక్షలు తెలుపుకోని స్వీట్‌లు తినిపించుకున్నారు.

**పెద్దేముల్‌లో..**

**సోదరి, సోదరుల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ**

పెద్దేముల్, ఆగస్టు 9, ప్రభాతవార్త: సోదరి, సోదరుల



మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. నువ్వు నాకు



రక్షా నేను నీకు రక్షా అంటు పెద్దేముల్ మండలం లోని ఆయా గ్రామాలలో శనివారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అన్నాతమ్ముళ్ళ క్షేమాన్ని కాంక్షిస్తు రాఖీలు కట్టిన అక్కా చెల్లెల్లను నిండు నూరెళ్ళు వర్ధిల్లాలంటు దీవించారు. రాఖీలు కట్టిన తమ సోదరిమణుల ఆశీర్వాదం తీసుకున్నారు. సోదరి మణులకు సోదరులు కానుకలు అందించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**నవాబు పేటలో..**

నవాబుపేట ఆగస్టు 9,ప్రభాతవార్త : మండల ప్రజలు శనివారం రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. అన్న చెళ్ళల్ల అనుబంధానికీ ప్రతీకగా నిలిచిన ఈ పండగ ఆడావిడి కనిపించింది. ముఖ్యంగ మిఠాయి దుకాణాల వద్ద, కిరాణా దుకాణాల వద్ద అడపడుచుల సందడి కనిపించింది. అన్నచెళ్ళల్లతో పాటు అభిమానంతో కూడిన అన్న దమ్ములకు కూడా మహిళలు రాఖీలు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఆడపడుచులకు అరుదైన ఈ పండగ సందర్భంగా రోడ్లపై మోటారు బైకులపై, కారుల్లో, ఆటోల్లో ఇతరాత్ర వాహనాలపై ఆడపడుచుల పుట్టిన ఇళ్ళకు వెళ్ళె దృశ్యాలు కనిపించాయి. ప్రత్యేకంగా రాఖీల దుకాణాలను వ్యాపారులు అదనంగా ఏర్పాటు చేశారు. తిరొక్క రకం రాఖీలను దుకాణాల్లో అలంకార బద్దంగా ఏర్పాటు చేయడంతో అవి దుకాణాలకే ఒక రకమైన అందాన్ని తెచ్చి పెట్టాయి. దాదాపుగా ఈ సందడి కనీసం మూడి రోజులైనా ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారికి సమయభావంతో, సుదూరంలో ఉండేవారు పండగ రోజు చేరుకోకపోవడంతో కనీసం మూడురోజుల పాటు రాఖీ పండగ సందడి కనిపిస్తుంది.

**నందిగామ లో..**

(నందిగామ ఆగస్టు 9 ప్రభాత వార్త) అన్నా చెల్లెలు.. అక్క తమ్ముడు ఆత్మీయ ప్రేమానుబంధానికి నిలువెత్తు నిదర్శనమైన రాఖీ పండుగను నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రాఖీ సందర్భంగా ప్రేమపూర్వకంగా తెచ్చిన రాఖీలను సోదరులకు కట్టి మిఠాయిలు తినిపించారు.

తమకు ఆప్యాయ పూర్వకంగా రాఖీలు కట్టిన అక్క చెల్లెళ్లకు కానుకలు ఇచ్చి కాళ్లు మొక్కి దీవెనలు అందుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొనీ విందు వినోదాలు జరుపుకున్నారు.

## గొప్ప కావ్యకన్యక నైమిష గ్రంథం : డా. మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఈ ప్రపంచానికి రచయితలు, సృజనకారులు చూపులతేనే కాదు రచనలతోనూ కని సమాజానికి ఇస్తారని, అలాంటిదే రచయిత శేషాచలపతిరావు కన్న ఒక అద్భుతమైన బాలిక, గొప్ప కావ్యకన్యక నైమిష గ్రంథమని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. ఇందులోని అంశాలన్నీ ప్రతీఒక్కరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో రచించి అందించారని, ముఖ్యంగా అలనాటి మహాభారతం నుండి ఇప్పటివరకు దైవము, ప్రకృతి వరకు సంబంధిత ఎన్నో అంశాలను స్పృశించారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మానుగ్రర శేషాచలపతిరావు రచించిన నైమిష గ్రంథావిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఇన్‌కంటాక్స్ శాఖ మాజీ చీఫ్ కమిషనర్ రాయసం వెంకటరామయ్య సభాధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ గౌరవ అతిథులు కె.భాస్కరరావు, డా. తటవర్తి రాజగోపబాలం, వారణాసి వెంకట కృష్ణమూర్తి, సంస్థ కార్యదర్శి మద్దా




ళి రఘురామ్ తదితరులతో కలిసి నైమిష గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ముందుగా సభకు రఘురామ్ స్వాగతం పలుకగా రచయిత శేషాచలపతిరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మామిడి హరికృష్ణ అద్భుత అజరామరమైన ప్రతీఒక్కరూ గుర్తించుకోదగ్గ గ్రంథమిదని కొనియాడారు. అనంతరం ఇతర అతిథులు మాట్లాడారు.

## బిసి రిజర్వేషన్ల పితామహుడు మండల్ : బాలరాజ్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ అని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ అన్నారు. 40 ప్రతిపాదనలతో మండల్ కమీషన్ సమర్పించిన తర్వాత 1990 ఆగస్టు 7న కమీషన్ సిఫార్సులలో భాగంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన రోజు అని అందుకే నేడు మండల్ డేగా దేశంలో ఓబీసీలు అందరు జరుపుకుంటారని తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలోని పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో ఫ్రంట్ రాష్ట్ర నాయకులు అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణగౌడ్‌లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్, పండుగ సాయన్నలకు చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జరపబోయే జనగణనలో కులగణన చేసి ఓబీసీలకు, విద్యా, ఉద్యోగ, చట్ట సభల్లో 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న దొరలు, భూస్వాములు, దేశముఖ్ దౌర్జ న్యాలు, అంత్యాచారాలు,



బీపి మండల్, పండుగ సాయన్నలకు నివాళులర్పింస్తున్న బాలగౌని బాలరాజ్ గౌడ్, అయిలి వెంకన్నగౌడ్,యెలికట్టే విజయకుమార్ గౌడ్ తదితరులు

వెట్టిచాకిరికి వ్యతిరేకంగా విరోచితం గా పోరాడారని గుర్తు చేశారు. దోపిడిదారుల సంపదను కొల్లగొట్టి పేదలకు పంచిపెట్టిన ఘనత పండుగ సాయన్నకు దక్కుతుందన్నారు. పండుగ సాయన్న స్ఫూర్తితో బీసీలంతా ఏకమై బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైరు శేఖర్, బడే సాప్, సింగం నాగేశ్వర్ గౌడ్, పోతగాని ఐలన్ గౌడ్ పాల్గొన్నారు.